ముందుమాట

లోక కళ్యాణాన్ని కోరుకునే "గిరిధర్ వాణి" ఆ పని చేయటానికి "గిరిధర్‌వాణి ఆనందనందనం" ను ఏర్పాటు చేసింది. ఈ ఆనంద నందనం విజయవాడ సమీపంలోని తాడేపల్లి వద్ద కలదు. ఇచ్చట ప్రతి గురు, ఆది వారాలలో గిరిధర్‌వాణి సత్యవర్ష అనే కార్యక్రమం జరపబడుతోంది. ఈ సత్యవర్షలో ప్రతి జీవికి, జీవి గురించిన సత్యాలు తెలియచేస్తోంది గిరిధర్‌వాణి. జీవి అసలు ఏ పనిమీద జన్మకి వచ్చింది?

ఆ పనిని ఎలా విజయవంతంగా పూర్తి చేసుకోవాలి?

భగవంతుడు అంటే ఏమిటి?

భగవంతుడిని ఎలా ఆస్వాదించాలి?

భగవంతుడితో ఉంటూ సంసారంలో ఎలా మెలగాలి?

సమాజంలో ఎలా ప్రవర్తించాలి? సమాజంతో ఎలా ప్రేమగా ఉండాలి?

లాంటి అనేక భగవత్ విషయాలను, అందరికీ అర్థమయ్యేలా ఏ సాధనా లేకుండానే బోధిస్తోంది గిరిధర్‌వాణి. ఈ సత్యవర్షలో అనేకమంది తడిచి ఆనందిస్తున్నారు. ధన్యులు అవుతున్నారు. గిరిధర్‌వాణి వర్షించిన సత్యాలలోని కొన్నింటిని పుస్తకాల రూపంలో పొందుపరచటం జరిగింది. అందరూ వీటిని పదే పదే చదివి, అన్వయించుకుని, ఆనందించాలి అన్న ఉద్దేశంతోనే ఈ సత్యాలను పుస్తకరూపంలో వెలువరించటం జరుగుతోంది. వీటిని అందరూ చదువుతూ ఆనందిస్తూ తరించాలని కోరుకుంటూ....

–గిరిధర్‌వాణి ఆనందనందనం

గిరిధర్ వాణి సత్యవర్ష

ప్రచురణకర్త : ముద్రించువారు

శ్రీ బి. గిరిధర్ సింగ్

గిరిధర్ వాణి సత్యవర్ష
9-62-77, డ్రైన్ స్ట్రీట్,
ఇస్లాంపేట, విజయవాడ -1
ఫోన్ : 0866 - 3294745

సంప్రదించవలసిన నెంబర్ :
08645 - 273373

ఈ సంచిక ప్రాప్తిస్థానము

Copy Rights Reserved

ప్రింటింగ్ చార్జ్ : 30
పోస్టేజీ అదనం

శ్రీ బి. గిరిధర్ సింగ్,

గిరిధర్ వాణి సత్యవర్ష 9-62-77,

ఇస్లాంపేట, విజయవాడ -520 001. ✆ : 0866-3294745, 6545745

గిరిధర్‌వాణి ఆనంద నందనం, తాడేపల్లి, ఫోన్ : 0866 - 3294745

website : www. appgv.org

email : info @ appgv.org **appgv.email @ gmail.com**

పుస్తక పరిచయం

జీవి ప్రపంచంలో ఇరుక్కుపోయిందని, ఆధ్యాత్మికంలో ఇరుక్కుపోయిందని అలాగే జీవి తనలో తనే ఇరుక్కుపోయిందని తెలియచేస్తూ, విడుదల పొందే మార్గాలు తెలియ చేయటమే భగవంతుడి "క్షమ"గా గిరిధర్ వాణి అభివర్ణించింది. భగవంతుని క్షమ గురించి గిరిధర్ వాణీ చేసిన ప్రసంగ సారాంశమే (23-3-10 నుంచీ 25-3-10 వరకు) ఈ పుస్తకము

గిరిధర్ వాణి ఆనంద నందనం

భగవంతుని క్షమ

- జీవికి విడుదల

జీవి విషయాలను అవగాహన చేసుకోలేకపోవటం వల్ల స్వయం కృతం వల్ల ప్రతి చోట బంధింపబడుతోంది. ప్రతి చోట ప్రతి సందర్భంలో ప్రతి ఒక్కరి దగ్గరా జీవి ఇరికింపబడి ఇబ్బంది పాలు అవుతోంది. కానీ ఆ ఇబ్బందులను ఎదుర్కొనే అవగాహన ఇబ్బందుల పాలు కాకుండా వుండే చాకచక్యం జీవికి లేదు. సొంత అవగాహన వల్ల ఏర్పడిన సొంత తెలివితేటలతో మరింతగా ఇబ్బంది పడుతోంది జీవి. అదే అవగాహన సరైన విధంగా జీవికి ఏర్పడితే జీవి ఎక్కడా ఇరికింపబడదు కదా!

జీవి ఇరికింపబడే సందర్భాలు ఏవో అక్కడ నుండీ ఎలా బయట పడాలో అసలు ఎక్కడా బంధింపబడి ఆగిపోకుండా ఎలా వుండాలో మనకు భగవంతుడు తెలియచేస్తున్నారు. మనము చేసే తప్పులు మనకు తెలియచెప్పటమే భగవంతుడి క్షమ. మనము తెలిసి చేసినా తెలియక చేసినా దాని ఫలాన్ని మనమే భోగించాల్సి వస్తోంది కదా! అలాంటి కర్మఫల భోగం నుండే మనలను విడుదల చేయటమే భగవంతుని క్షమ మన వల్ల ఎలాంటి పొరపాట్లు ఎక్కడ జరుగుతాయో అవి జరగకుండా ఎలా వుండాలో మనకు అవగాహన చేయించటమే భగవంతునికి మనపైన గల క్షమ. ఆక్షమే మనలను తప్పిస్తుంది. భగవంతుడికి జీవిపైన వున్న క్షమే జీవిని సర్వకాల సర్వావస్థలలోనూ విడుదల చేస్తుంది. మనమీద అకారణంగా అంతటి క్షమను కురిపిస్తున్న భగవంతునికి శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియచేసుకుందాం! కృతజ్ఞతా పూర్వకంగా వారి క్షమను

రుచి చేసే ప్రయత్నం చేద్దాం! ప్రపంచంలో, ఆధ్యాత్మికంలో, మనలో మనం ఇరికింపబడకుండా ఎలా వుండాలో వరుసగా అవగాహన చేసుకుందాం!

బంధం :- జీవి ముఖ్యంగానూ మొదటిగానూ బంధించబడేది బంధంలోనే. ఈ బంధం జీవిని, జీవి యొక్క నిజాన్ని అనుభవించకుండా అడ్డుపడుతుంది. ఈ బంధాలలో బంధింప బడకుండా వుండాలంటే ఎలాగో చూద్దాం! మనవల్ల ఇతరులకు కలుగుతున్న మేలును మనము గమనించినట్లయితే జీవి Package దానిని ఎప్పటికీ మరచిపోదు. “నావల్ల వీడికి ఇంత మేలు జరిగింది కదా” అని జీవి గుర్తులో వుంచుకుని అహంకరిస్తుంది వారినుంచీ returns ఆశిస్తుంది, వారి నుండీ తిరిగి మేలును ఆశిస్తూ బంధంలో ఇరుక్కుంటుంది. అలాగే ఇతరుల బాధ్యతను సొంతం చేసుకుని బంధంలో పడుతుంది. ఇతరులకు మేలుచేయాలని బాగు చేయాలని ధృఢమైన సంకల్పంతో బంధంలో పడిపోతుంది జీవి. అయితే ఇక్కడ ఇతరులకు మేలు చేయకూడదని చెప్పట్లేదు. మనము బాధ్యత తీసుకుని మన సొంత Plan తో సొంత ఉద్దేశంతో చేయకూడదు అని చెప్పటం జరుగుతుంది.

ఇతరులకు మన ద్వారా శుభం కలిగే విధంగామనము భగవంతుని చేతిలో పనిముట్టుగా వుండగల్గితే చాలు. అంటే మనము అతి సహజంగా ఒక పనికి ఉపయోగపడుతూ వుండాలి, ఉపయోగపడుతున్న విధి విధానాలను కాక మనలను ఉపయోగించుకుంటున్న భగవంతునే గుర్తులో వుంచుకోవాలి. అప్పడు మన చిత్తంలో ఏమీ record కాక ఎలాంటి ఋణాలు మనకు ఏర్పడదు. అతిగా అన్నిటా వుండి అంతా మీద వేసుకున్నా

మనకు సరిపోదు అలాగే అన్నిటినీ కష్టదాటుగా దాటేసినా సరికాదు. ఎందుకంటే ఏదైనా ఒక చర్య జరిగితేనే దానిద్వారా భగవంతుడు అర్థమవుతారు, వారి తత్వం బోధపడుతుంది కాబట్టి ఆ చర్య జరగటానికి అనుకూలంగా మనము భగవంతుని చేతిలో పనిముట్టుగావుంటే చాలు!

మనవల్ల జరిగినవి మనకుగుర్తు వుంటే మనకు ఎన్నటికీ విడుదల వుండదు. ఇక్కడ ఒక విషయాన్ని మళ్ళీ మళ్ళీ చెప్పకుందాం! మన వల్ల జరుగుతున్న విషయాన్ని కానీ, మనము భగవంతునికి వాడబడుతున్నామన్న విషయం కానీ మనము గుర్తుంచుకోకూడదు, కేవలం భగవంతుడినే గుర్తుంచుకోవాలి వారే మనకు ఆధారం అని గుర్తుండాలి. ఈ గుర్తు మనలను బంధాలనుండీ విడుదల చేస్తుంది, బంధింపబడకుండా కూడా కాపాడుతుంది. మనము బంధింపకుండా వుండే ఉపాయాన్ని తెలియ చెప్పటమే భగవంతుని క్షమ

కర్మ :- ఇతరులు ఇతరులతో వున్న విషయాలు విశేషాలు మనకుగుర్తుంటే మనము బంధంలో పడతాము. ఇతరులకు మనము మనతో వున్న విషయాలు విశేషాలు గుర్తుంటే మన కర్మ ఏర్పడుతుంది. ఎలాగో చూద్దాం! ఇతరులకు మనవల్ల మేలు కలుగుతుందని కానీ మేలు కలిగిందని కానీ గుర్తుంటే వారు మనపట్ల కృతజ్ఞతను కలిగివుంటారు. మన యొక్క విశేషాలు అంటే మనము మాత్రమే కలిగివున్న ప్రత్యేకతలు ఇతరులు గుర్తులో వుంచుకున్నా వారు మనపట్ల ఈర్ష్యనో, ఆరాధననో కలిగి వుంటారు మనలను ఆదర్శంగా తీసుకుంటారు. మన యొక్క బలాబలాలు ఇతరులకు తెలిసినా వారి బాధ్యత మనమీద వేసి మన

భుజాలపై బరువు వేస్తారు అంటే మనమీద ఆధారపడతారు మన నుంచీ సహాయాన్ని ఆశిస్తారు.

ఇతరులకు మనపట్ల కృతజ్ఞత వున్నా ఆరాధన, ఈర్ష్య, ఆశ వున్నా మనమీద ఆధారపడినా మనము దానికి తగినట్లుగా ప్రవర్తించక తప్పదు ఇతరులు మనలను అర్థం చేసుకున్న విధంగానే మనము ప్రవర్తించాల్సి వస్తుంది వారికి ఉపయోగపడే విధంగానే మనము మెలగాల్సి వస్తుంది కానీ మనము మనలా వుండలేము. మనము మనలా కాక వారి అభిప్రాయంలో ఎలా వున్నామో అలా వుండేలా కర్మ చేయాల్సి వుంటుంది.

ఎదుటి వారికి మన మీద వున్న అభిప్రాయానికి మనమెలా బాధ్యులమవుతాము? వారి మనసులో ఏమి అనుకుంటారో మనకెలా తెలుస్తుంది? ఇలా అయితే నలుగురితో మెలగటం కష్టంకదా అడవులలోకి పోవాలా? అని ఎవరికైనా ప్రశ్నలు రావచ్చు వాటికీ సమాధానం తెలుసుకుందాం!

మనలను ఇతరులు చూసినప్పుడు వారికి మనం కనపడకూడదు మనలని వాడుకుంటున్న భగవంతుడే కనపడాలి. అది ఎలా అంటే "ప్రతీది భగవంతుడి వల్లే జరిగేది కానీ నా వల్ల కాదు" అన్న అభిప్రాయాన్ని మనముఎదుటి వారికి కలిగించాలి. మనము ఎప్పుడూ భగవంతునికి కృతజ్ఞతగా వుంటే ఇతరులు కూడా భగవంతునికే కృతజ్ఞతలు తెలియచేస్తారు కానీ మనకు తెలియచేసి మనమీద మరల మరల ఆధారపడరు. "నాకు ఆధారం భగవంతుడే" అన్న విధంగా మనము ప్రవర్తిస్తే

వారుకూడా భగవంతుడి మీదే ఆధారపడతారు. "నేను కలిగివున్నవిశేషాలు భగవంతుడి వల్ల కలిగి వున్నాను" అని మనం పదే పదే చెప్పటం వల్ల వారి దృష్టి భగవంతుని వైపు మరలి భగవంతుని విశేషాలకు ఆకర్షింపబడతారు లేదంటే మన విశేషాలపై దృష్టి నిలిపి మనకు ఆకర్షింపబడతారు.

ఇలా అంతా భగవంతుడి వల్ల భగవంతుడి చేత భగవంతుడి కోసం జరగబడుతోంది అన్న విధంగా మనం ప్రవర్తిస్తే మనసా, వాచా కర్మణా ప్రవర్తిస్తే మనము ఇతురుల దృష్టిలో బంధింప బడము. అప్పుడు మనము వారి అభిప్రాయం ప్రకారం వారి అవసరం కోసం పని (కర్మ) చేయకుండా మనము మనలా వుండొచ్చు.

మనకు ఎవరూ ఏవిషయమూ గుర్తువుండక పోతే బంధం లేదు, మనము మన విషయాలు ఎవరికీ గుర్తు వుండకపోతే కర్మ లేదు. అప్పుడు ప్రతి ఒక్కరూ ఒకరి నుండీ ఒకరు విదుదల కాబడి భగవంతుని వైపు మరలుతారు భగవంతుని పై ఆధారపడతారు. అందరికీ సరైన సుఖసంతోషాలు లభిస్తాయి అందరూ ఆనందంగా వుంటారు.

ఈ బంధం, కర్మలను సరిగా అర్థం చేసుకోవాలి. ఒకరితో ఒకరు కలవకూడదు, మాట్లాడకూడదు, సహాయపడకూడదు అని కాదు ఇక్కడ చెప్తోంది. ఏది చేసినా ఏమి జరిగినా గుర్తులో పెట్టుకోకూడదు అనే చెప్పబడుతోంది. ఏమీ ప్రవర్తించకూడదు అని కాదు చెప్తోంది మన ప్రవర్తనను "భగవంతుడే ఆధారం", "అంతా భగవంతుడి వలనే" అనే margins మధ్యలోనే వుంచాలని చెప్పటం జరుగుతోంది.

ఈ విధమైన గుర్తుతో, ఈ విధమైన ప్రవర్తనతో బంధాలను కర్మల

నుండీ విడుదల కావచ్చని చెప్పడమే భగవంతునికి మనపైన వున్న క్షమ. ఇలా బంధాలనుండీ కర్మల నుండీ విడుదల పొందితే ప్రపంచం నుండీ విడుదల పొందినట్లే.

ఆశ :- మనకి మనకి ప్రాపంచికంగా కానీ ఆధ్యాత్మికంగా కానీ దేనిపట్లైనా ఆసక్తి వున్నా వ్యామోహం వున్నా అవి నెరవేరటానికి మన కాలం వాడబడుతుంది. మనము కేవలం భగవంతుని మాత్రమే గుర్తుంచుకోవాలి అని అనుకున్నాం కదా అలా గుర్తులో వుంచుకున్న భగవంతుడి మీదే మనకు ఆశ పుట్టవచ్చు.

భగవంతుని పూర్తిగా అర్ధంచేసుకోవాలని, భగవంతుని సేవ చేయాలని, భగవంతుని చేరాలని, భగవంతుని మెప్పించాలని ఇలా ఏదో ఒకరకమైన భావం ఏర్పడి అది తీవ్రమై ఆశగా మారవచ్చు, అప్పుడు ఆ ఆశ తీర్చటానికి మన కాలం వాడబడుతుంది. అంటే భగవంతుని పూర్తిగా అర్ధం చేసుకోవాలి అన్న ఆశ పుడితే ఆపనే జరుగుతూ వుంటుంది కాలం దానికే వెచ్చింప బడుతుంది కానీ మనకేమి అవసరమో దానికి మన కాలం వాడబడదు.

మనకేమి అవసరమో మనకేది మేలో మనకన్నా భగవంతుడికే తెలుసు కాబట్టి మనము ఆయన చిత్త ప్రకారం వుండాలని నిర్ణయించుకోవాలి. మనకేమి కావాలో భగవంతుడికి తెలుసు అని ఒప్పకుని భగవంతుడి చిత్త ప్రకారం వుండాలి అని నిర్ణయించుకోవటం వల్ల “ఇలా వుండాలి, ఇది కావాలి” అన్న ఆశలలో పడి ఇరుక్కుని కాలం వృధా చేసుకోకుండా వుండగలుగుతాం.

భోగం :- ఆశ అంటే మనము కోరుకునేది భోగం అంటే మనలను కోరుకునేది. అంటే మనలను మన అర్హతలను చూసి మనలను వరించే స్థితి గతులు, ఐశ్వర్యం ఇలాంటి వాటిని భోగం అంటారు. మనము వెంటపడితే ఆశ మనలని వెంబడించి వచ్చేది భోగము. భగవంతుని మాత్రమే గుర్తులో వుంచుకున్న మనకి కూడా భోగం వస్తుంది.

భగవంతునితో పాటు అన్నీ గుర్తున్న వారికి లేదా భగవంతుడు తప్ప అన్నీ గుర్తున్న వారికి కీర్తి ప్రతిష్టలు, హోదా, ఐశ్వర్యం లాంటి భోగాలు వరిస్తాయి. భగవంతుని మాత్రమే గుర్తుంచుకున్న మనకి ఆనందం లాంటి భోగాలు వరిస్తాయి. వస్తున్న ఆనందానికి అలవాటు పడి edict అయిపోయి ఆనందాన్ని వెతుక్కుని ఆనందంకోసం వెంపర్లాడి, ఆనందం మీద ఆధారపడకూడదు. ఆనందం దానంతట అది మనకు భోగం ఎక్కించటానికి వచ్చింది కాబట్టి దానిపనిని అది మనకు మేలు కలిగే విధంగా చేసుకుంటూ వుంటుంది.

మనము ఈ రోజు ఆనందం ఎక్కువగా వుంది లేదా తక్కువగా వుంది అని బేరీజు వేసుకోకూడదు, ఈ చర్య వల్ల ఆనందం ఎక్కువగా వస్తుందేమో అని అంచనా వేసి అలా ప్రవర్తించకూడదు. ఆనందంగా లేదని విచారంలోకి వెళ్ళి ప్రవర్తనను మార్చుకోకూడదు, ఆనందం మీద ఆధారపడిపోకూడదు.

ఇవన్నీ జరగాలంటే మనకి ఈ క్రింది విషయం గుర్తుండాలి :-

మనము కేవలము భగవంతుని మాత్రమే గుర్తుంచుకోవటం వల్ల

భగవంతుని మీద ఆధారపడ్డ ఆనందం మన గుర్తులో వున్న భగవంతుడిని వెంబడిస్తోంది అది భగవంతుని కనుసన్నలలో భగవంతుని ఇష్ట ప్రకారం మనలుతూ మనలను భోగింప చేస్తోంది. అదే మనలను ఆనందింపచేస్తుంది. కానీ మనం ఆనందించక్కర్లేదు ఆనందాన్ని పట్టిపెట్టుకుని అలవాటు పడక్కర్లేదు. అదే మనలను వెంబడిస్తుంది కానీ మనం దానిని వెంబడించక్కర్లేదు. ఆనందానికి దిశా నిర్దేశం చేసేది భగవంతుడు కానీ మనం కాదు. ఆయన గీసిన map ప్రకారం ఆనందం పని చేస్తుంది అన్న అవగాహన మనకు వుంటే మనం ఆనందంలో పడిపోము, ఆనందంను పడేసుకోము. ఆనందంలో ఇరుక్కోకుండా ఇలా వుండొచ్చు.

ఇలా భగవంతుడిని మాత్రమే గుర్తులో పెట్టుకోవటం వల్ల వచ్చే side effect ఆశనుంచీ original effect ఆనందం నుండీ విడుదల పొందవచ్చు. అంటే ఆధ్యాత్మికంగా ఎక్కడా ఇరికింపబడకుండా విడుదల పొందవచ్చు.

మనము బంధం కర్మలలో పడకుండా ఎలా వుండి ప్రపంచం నుండీ విడుదల పొందాలో తెలుసుకున్నాం. అలాగే ఆశ, భోగములలో పడకుండా ఎలా వుండి ఆధ్యాత్మికం నుండీ విడుదల పొందాలో తెలుసుకున్నాం. ఇక మన నుంచీ మనం ఎలా విడుదల పొందాలో కూడా తెలుసుకుందాం! మనము కలిగి వున్న లక్షణాలు శరణాగతి, దివ్యత్వము. వీటిలో కూడా మనము ఇరుక్కుపోయే ప్రమాదం వుంది కాబట్టి వీటి విషయంలో ఎలా వుండాలో తెలుసుకుందాం!

ప్రతీ దానికి భగవంతుడే ఆధారం అని మనము గుర్తులో వుంచుకుని ఆయన మీద ఆధారపడుతున్నాం కదా అంటే శరణాగతిలో వుంటున్నాం

కదా! ఇలా శరణాగతిలో వున్న మనం ఎప్పటికీ లొంగి దాస్యంలో వుండిపోయే ప్రమాదం వుంది అలా అని శరణాగతిలో లేకపోతే దారి తప్పి చెడిపోయి చెట్టునుంచీ విడిపోయే ప్రమాదం వుంది. అంటే శరణాగతిలో వుండాలి కానీ బానిసలాగా దాసునిలాగా వుండిపోకూడదు. శరణాగతిలోనూ వుండాలి శరణాగతుడిగానూ మిగిలిపోకూడదు.

అది ఈ క్రిందివిధంగా సాధ్యమవుతుంది :-

మనము బాబా చేసుకునే విన్నపము బాబా చేత చేయి పట్టించుకునే విధంగా వుండాలి. “బాబా నాకు ఫలానా కావాలి అది నువ్వే ఇవ్వాలి నీ మీదే ఆధారపడ్డాను” అనటం శరణాగతి అనిపించుకోదు. “నాకు ఏది మేలో నీకు తెలుసు నన్ను నీ ఇష్టం వచ్చినట్లు మలచుకో” అని చెప్పకోవటం శరణాగతి. మన అవసరాలకు బాబా మీద ఆధారపడటం శరణాగతి కాదు. బాబా మనకేమి ఇవ్వదలచుకొన్నారో దాన్ని పొందటానికి సంసిద్ధతను వ్యక్తం చేయటం శరణాగతి. “నా మూర్ఖత్వానికి, నా అమాయ కత్వానికి, నా మొండి తనానికి, నా అజ్ఞానానికి, నా విజ్ఞానానికి నేను బలి కాకుండా బంధింపబడకుండా నీ కృపే నన్ను కాపాడుతోంది” అన్న భావం కలిగివుండటం వల్ల బాబా మన చేయిపట్టుకుని వుంటారు.

బాబా చేత పట్టించుకోవడం వల్ల శరణాగతిలో వున్నట్లూ అవుతుంది బాబా చేతిలో వుండటం వల్ల యజమానికి సంబంధించిన వారిగా వుండటం జరుగుతోంది. శరణాగతిలో వుంటూ బాబా చేతికి పట్టుబడటం వల్ల బాబాకి సంబంధించిన వారము అవుతాము కానీ బానిసలం కాము. అంటే శరణాగతిలో వుంటున్నా శరణాగతి అనే చట్రంలో బంధింపబడటం

లేదు. కేవలం బతకటానికి శరణాగతి చాలు కానీ సదా జీవించటానికి కావల్సిన నిత్య జీవము పొందటానికి నిజాన్ని అనుభవించటానికి శరణాగతి చట్రంలో ఇరుక్కుపోకూడదు. ఈ విషయం మనకు తెలియ చెప్పటంలోనే భగవంతుడి క్షమ మనపై ఎంత వుందో మనకు తెలుస్తోంది.

జీవి దివ్యత్వము దగ్గర కూడా ఇరుక్కుపోయే ప్రమాదం వుంది అనుకున్నాం కదా దాని గురించి తెలుసుకుందాం! బాబా మీద ఆధారపడ్డాం అని మాట వరసకి అనటమే కాకుండా నిజమైన శరణాగతిలో వుంటూ వున్నప్పుడు మనకి నిజంతో అనుసంధానం అవుతూ నిజ లక్షణాలు రావచ్చు అంటే మన దివ్యత్వం మరింతగా పెరుగుతూవుంటూ జీవ లక్షణాల స్థానే నిజ లక్షణాలు వస్తూ వుంటాయి. అప్పడు ఆ నిజ లక్షణాలను దివ్యత్వాన్ని, దివ్యత్వపు workout ని చూస్తున్న మనకు తృప్తి, శాంతి వస్తాయి.

ఈ తృప్తి, శాంతి రావటం correct అయితే ఆ తృప్తి, శాంతికే relax అయిపోతే గమ్యానికి చేరకుండానే ప్రయాణం ఆగిపోతుంది. అలా జరగకుండా వుండాలంటే తృప్తి, శాంతి మార్గమధ్యలో అలసటను పోగొట్టటానికి దొరికిన పానీయాలే అని మనకి అర్ధమవ్వాలి. నిజ గమ్యానికి చేరి నిజ విశ్రాంతిని పొందాలి కానీ తృప్తికి, శాంతికే సరిపెట్టుకోకూడదని తెలియాలి. దివ్యత్వము work out లోకి రావటం వల్ల అహానికి తృప్తి, శ్రమ పడాల్సిన అవసరం లేకుండా పని జరిగిపోవటం వల్ల package కి శాంతి లభిస్తోందని అర్ధం చేసుకోవాలి. అప్పడు దొరికిన శాంతికి, తృప్తికి సంతృప్తి పడి ప్రయాణాన్ని ఆపేయము. అంటే దివ్యత్వపు ప్రభావంలో పడి ఆగిపోము.

ఇలా మనము మన సొంత దివ్యత్వము, మన శరణాగతిలలో కూడా ఇరుక్కుపోయే ప్రమాదం నుంచీ తప్పించుకోవచ్చు. ఇలా ఎక్కడా ఇరుక్కోకపోవటం వల్ల మన కాలము సద్వినియోగ పడుతుంది.

మనం 1) ప్రపంచంలో 2) ఆధ్యాత్మికంలో 3) మనలో మనం ఇరుక్కుపోయే ప్రమాదం వుందని చెప్పి అలా జరగకుండా వుండాలంటే ఎలా వుండాలో నేర్పించడమే మనపై భగవంతునికి వున్న క్షమ. మనపై ఇంతటి క్షమను కురిపించిన భగవంతునికి నమస్కారాలను, కృతజ్ఞతను తెలియచేసుకుందాం. క్షమను ఆస్వాదిస్తూ విడుదల పొందుదాం! ప్రపంచం నుండీ విడుదల పొందే మార్గం చెప్పినందుకు నమస్కారాలు తెలియ చేసుకుందాం! ఆధ్యాత్మికం నుండీ విడుదల పొందే మార్గం చెప్పినందుకు కృతజ్ఞతలు తెలియ చేసుకుందాం! మన నుంచీ మనం విడుదల పొందే మార్గం చెప్పిన వారి క్షమకు సర్వదా సాక్షులు లాగా వుందాం!

క్షమా శీలా జై!

- గిరిధర్ వాణీ ఆనంద నందనం

23-3-10 to 25-3-10

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీని ఒప్పదల పొంది.
యజమానిగా స్వీకరించిన ప్రతి జీవికి,
అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ చేసిన దిశా నిర్దేశము

1. జీవి, తన దివ్యత్వాన్ని (శక్తి-యుక్తులను) అపరిమితంగా పెరగనిస్తూ, ఆ దివ్యత్వంతో జతకూడి ఆనందించటమే తన **లక్ష్యంగా** వుండాలి.

2. ఈ లక్ష్యాన్ని పొందటానికి, జీవి తనదైవ అభిప్రాయము - ఆలోచనలతో పని చేస్తూ శ్రమ నొందక, తన దివ్యత్వాన్ని పని చేయనీయాలి. ఆ పనిని జీవి మౌనంగా గమనిస్తూ, దివ్యత్వాన్ని ఆస్వాదించాలి. Let "it" to work అనబడే ఈ Concept జీవిని లక్ష్యాన్ని చేర్చే **మార్గము.**

3. అందరిలోనూ భగవంతుడు వున్నా, జీవి తను యజమానిగా స్వీకరించిన అఖండ పరిపూర్ణ పరబ్రహ్మనే గమనిస్తూ, గ్రహిస్తూక, స్వీకరిస్తూ, అన్వయించుకోవాలి. (☞Observe ☞Absorb ☞Apply) దీనినే తన ధర్మంగా గుర్తెరిగి ఈ స్వధర్మం అనే **ఆయుధం** ను జీవి సదా ధరించాలి.

4. జీవి తన ఇష్టానుసారం **సేవ** చేయక, తనలో వున్న దివ్యత్వాన్నే సేవచేయ నివ్వాలి. అప్పుడు ఆ దివ్యత్వం యజమాని నిర్దేశించిన రీతిలోనే సేవ చేస్తూ యజమాని చేతిలో పనిముట్టు **లాగా** జీవిని వుంచి ధన్యతను చేకూరుస్తుంది.

5. యజమానే తనను ప్రేమిస్తున్నారని జీవి విశ్వసించి. ఆ **ప్రేమ** తనతోనిరంతరం సహచరిగా వుంటున్న విషయాన్ని గమనించాలి. ఆ ప్రేమలో నిరంతరంతరించాలంటే **"పరిశుద్ధత"** ను తప్పక కలిగి వుండాలని జీవి గుర్తుంచుకోవాలి.

6. యజమాని తనకు చేస్తున్న మేలును గమనించి, ఆ మేలు సదా సంతోషంగా స్వీకరించి లబ్ధి పొందటమే జీవి యొక్క **సత్యము**

ఇలా యజమాని నిర్ధేశించిన రీతిలో నిజ జీవితాన్ని జీవించే వారికి ఏనిందా రాదు. ఒకవేళ నింద వచ్చినా సత్యమే జీవి సత్యానికి సాక్ష్యమిస్తుంది. ఇదే అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ ఇచ్చే **అభయం.**